నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
శుక్రవారం
18-07-2025
పేజీలు: 02



# జూనియర్ రివ్యూ



ప్రముఖ వ్యాపారవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయం అవుతూ శ్రీలీల హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ సినిమానే "జూనియర్". గట్టి ప్రమోషన్స్ నడుమ థియేటర్స్ లో రిలీజ్ కి వచ్చిన ఈ చిత్రం ఎలా వుందో సమీక్షలో చూద్దాం రండి. తన చిన్నతనం నుంచే తన నాన్న కోదండపాణి (వి రవిచంద్రన్) వల్ల మిస్సయిన ప్రతీ మెమొరీని మళ్ళీ తెచ్చుకోవాలని లైఫ్ ని ఎంజాయ్ చెయ్యాలని చూసే బ్రైట్ స్టూడెంట్ అభినవ్ (కిరీటి) తన యంగ్ లైఫ్ ని ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తాడు. ఇలా స్ఫూర్తి (శ్రీలీల) ని ఇష్టపడి ఆమె జాబ్ లో చేరిన కంపెనీ రైస్ సొల్యూషన్స్ లో జాయిన్ అవుతాడు. అయితే ఆ కంపెనీకి కాబోయే సీఈఓ విజయ సౌజన్య (జెనీలియా)కి అభి అంటే ఒక నెగిటివ్ ఇంప్రెషన్ పడుతుంది. ఇక్కడ నుంచి వీరి ప్రయాణం ఎలా సాగింది? అభికి విజయకి ఉన్న లింక్ ఏంటి? సౌజన్యకి సీఈఓ అయ్యేముందు ఎదురైనా సవాళ్లు ఏంటి? అభి ఫ్లాష్ బ్యాక్ ఏంటి అనేవి తెలియాలి అంటే ఈ సినిమా చూడాలి. ఈ సినిమాతో యంగ్ హీరో కిరీటి ఒక సాలిడ్ డెబ్యూ ఇచ్చాడని చెప్పవచ్చు. కంటెంట్ పరంగా పక్కన పెడితే జూనియర్ సినిమా తన వన్ మ్యాన్ షో అని చెప్పొచ్చు. హీరోగా తన రోల్ లో మంచి స్క్రీన్ ప్రెజెన్స్ అండ్ స్టైలిష్ మ్యానరిజంలతో ఇంప్రెస్ చేసాడు. వీటి అన్నిటినీ మించి కిరీటి డాన్స్ పరంగా మాత్రం దుమ్ము లేపేసాడానికి చెప్పొచ్చు. ఫస్ట్ సాంగ్ నుంచి శ్రీలీలతో స్పెషల్ సాంగ్ వరకు స్టైలిష్ గా ప్రతీ స్టెప్ పర్ఫెక్ట్ కట్ తో ఈజ్ గా చేసేసాడు. ముఖ్యంగా శ్రీలీలతో స్పెషల్ సాంగ్ అయితే ఆమెనే డామినేట్ చేసేసాడు. జూనియర్ ఎన్టీఆర్ స్పీడ్, అల్లు అర్జున్, రామ్ చరణ్ లాంటి గ్రేస్ మిక్స్ చేసినట్టుగా డాన్స్ పరంగా మాత్రం కిరీటికి ఎక్కువ మార్కులే అందుకున్నాడు. ఇక శ్రీలీల తన రోల్ లో పర్వాలేదు. స్పెషల్ సాంగ్ లో ఇంకా బాగుంది. అలాగే వి రవిచంద్రన్ తన రోల్ లో బాగా చేసారు. తనపై ఫ్లాష్ బ్యాక్ ట్విస్ట్ అలానే కొన్ని ఎమోషనల్ సీన్స్ సెకండాఫ్ లో బాగున్నాయి. ఇంకా రావు రమేష్ తన పాత్రలో బాగా చేశారు. యంగ్ హీరో కిరీటి తనలోని టాలెంట్ మొత్తాన్ని చూపించేందుకు ఈ డెబ్యూ ఎంచుకున్నాడో ఏమో కానీ కంటెంట్ పరంగా మాత్రం డిజప్పాయింట్ చేసాడు. తన టాలెంట్ కి తగ్గట్టుగా సాలిడ్ కథా, కథనాలు ఉండే కొత్త తరహా కంటెంట్ ని పట్టుకొని ఉంటే తన డెబ్యూకి మరింత కలిసొచ్చేది. కానీ ఈ సినిమాలో అలాంటిది లేదు. పైగా పరమ బోరింగ్ కథా కథనాలు చాలా సినిమాలు కలిపి ఆల్ మిక్స్ ఫ్రూట్ జ్యూస్ లా ఈ సినిమా అనిపిస్తుంది. ఫస్టాఫ్ అయితే దారుణంగా సాగుతుంది. మినిమమ్ ఎంగేజ్ చేసే అంశాలు కనిపించవు. ఏదో వెళుతుంది అంటే వెళ్తున్నట్టు ఉంటుంది అంతే. ఒక సీన్ కి మరో సీన్ కి సరిగ్గా ఫ్లో కూడా లేదు. ఇదే తంతు ఇంటర్వెల్ వరకు కొనసాగుతుంది. ఇక ఇలాంటి డల్ ఫస్టాఫ్ తర్వాత సెకండాఫ్ లో కొంతమేర ఓకే కానీ మళ్ళీ తర్వాత పరమ రొటీన్ స్క్రీన్ ప్లే బోరింగ్ సన్నివేశాలతో సాగుతుంది. కొంచెం పర్వాలేదు అనిపించే ఆ ఎమోషనల్ సీన్స్ కూడా లేకపోతే ఈ చిత్రం మరింత డిజప్పాయింట్ చేసేది. ఈ సినిమాలో తారాగణం పరంగా కూడా మేకర్స్ తగ్గలేదు. అయితే ఈ తారాగణంని సరిగా వాడుకోలేదు అనిపిస్తుంది. శ్రీలీల నామమాత్రం గానే ఉంది, జెనీలియా లాంటి నటిని పెట్టుకొని ఆమెకో డల్ అండ్ అర్థం లేని పాత్ర ఇచ్చారు. ఆమె నటనకి గాని సినిమాలో ప్రభావవంతంగా చూపే పాత్రగా కానీ ఏవి ఎఫెక్టీవ్ గా అనిపించలేదు. అలాగే సినిమాలో ప్రతినాయక పాత్ర కూడా బలహీనంగా ఉంటుంది. ఎంతో బిల్డప్ ఇచ్చి సింపుల్ గా ముగించేస్తారు. నటుడు అచ్యుత్, ఇంకా ఇతర కొందరి పాత్రలు కూడా పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదు. ఈ సినిమాలో నిర్మాణ విలువలు బాగున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం బాగుంది. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ బాగుంది మంచి విజువల్స్ అందించారు. ఎడిటింగ్ ఇంకా బెటర్ గా చేయాల్సింది. కొన్ని కొన్ని సీన్స్ ఒకదానికి ఒకటి లింక్ లేకుండా సింక్ మిస్ అయ్యినట్టు కనిపిస్తాయి. ఇక దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి విషయానికి వస్తే.. తాను కిరీటిని బాగా చూపించే యత్నంలో కథా, కథనాలు వదిలేసారు. పరమ రొటీన్ కథను పట్టుకొని కేవలం కొన్ని మూమెంట్స్ తప్ప మిగతా కథనం అంతా బోరింగ్ అండ్ అవుట్ డేటెడ్ గానే అందించారు. వీటితో తన వర్క్ మాత్రం అంతగా ఆకట్టుకోదు. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ "జూనియర్" సినిమా కిరీటి నుంచి తానేంటో చూపించుకునే డెబ్యూ అని చెప్పొచ్చు. తాను మంచి ఎఫర్ట్స్ పెట్టి షైన్ అయ్యాడు. కానీ కంటెంట్ పరంగా మాత్రం అంతగా సినిమా ఆకట్టుకోదు. ఎక్కడో కొన్ని మూమెంట్స్ తప్పితే మిగతా సినిమా అంతా డల్ గానే అనిపిస్తుంది.

## హాట్ లుక్‌లో తమన్నా

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మిల్కీ బ్యూటీ తమన్నా తాజాగా లేటెస్ట్ ఫ్యాషన్ ఫోటో షూట్‌తో అదరగొట్టారు. మోడ్రన్ డ్రెస్‌లో సరికొత్త ట్రెండ్ సృష్టించేలా తమన్నా అందరి దృష్టిని ఆకర్షించారు. యాష్ కలర్ టీ షర్ట్, బ్లాక్ కలర్ స్లీవ్ లెస్ గౌన్ వేసుకుని సరికొత్తగా కనిపించారు. సరికొత్త ట్రెండ్‌కు అనుగుణంగా దానికి సరిపడా జ్యువెలరీతో ఫోటోలకు ఫోజులిచ్చారు. ఈ ఫోటోస్ వైరల్ అవుతున్నాయి.సరికొత్త మోడ్రన్ దుస్తుల్లో ఫ్యాషన్‌కు సరికొత్త అర్థం వచ్చేలా మిల్కీ బ్యూటీ మెరిసిపోయారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. 'గ్లామర్ ట్రెండ్ కాదు... అది నా భాష' అంటూ ఈ ఫోటోలకు క్యాప్షన్ ఇచ్చారు మిల్కీ బ్యూటీ. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వరుస మూవీస్‌లో తనదైన నటనతో తమన్నా మెప్పించారు. ఓ వైపు మూవీస్ మాత్రమే కాకుండా స్పెషల్ సాంగ్స్‌లోనూ మెరిశారు. తమన్నా లాస్ట్‌గా 'ఓదెల 2' మూవీలో శివశక్తి పాత్రలో మెప్పించారు. అలాగే, 'రైడ్ 2' మూవీలోనూ నటించారు.



## నేను లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..?

### సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొచ్చిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేం ఏం జేసిన బాజాప్తా చేస్తాం. బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు. అయినా నాకు తెల్వక అడుగుతా.. లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..? లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..? లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..? కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. పక్క రాష్ట్ర మంత్రి, యువకుడు. నాతో డెఫినెట్‌గా సత్సంబంధాలు ఉన్నాయి. మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం. కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అయినా ఆయన మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా..? నేనోదో గూండాను.. దావూద్ ఇబ్రహీమ్‌ను చీకట్లో కలిసినట్లు ఆ డైలాగులు ఏందిరా హౌలా..? నేను అడిగింది ఏంది..? నేను చెప్పింది ఏంది_ _ _? నేను ఏమైనా నీలాగా దొంగను కలిశానా..? నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా ఢిల్లీలో. చీకట్లో పోయి అమిత్ షా కాళ్లు పట్టుకుని, మోదీగారి పాదాలకు ప్రణమిల్లి చిల్లర రాజకీయం చేస్తున్నానా..? పక్క రాష్ట్రం మంత్రి యువకుడు నాకు తమ్ముడి లాంటోడు కలిస్తే కలుస్తా.. కానీ కలవలేదు. దానికేదో ఆయన గొప్ప విషయం కనిపెట్టినట్టు.

# మై బేబి రివ్యూ

ఇటీవల తమిళంలో విడుదలై భారీ విజయం సాధించిన 'DNA' చిత్రం ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎస్.కె. పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాత సురేష్ కొండేటి ఈ చిత్రాన్ని 'మై బేబి' పేరుతో తెలుగులోకి విడుదల చేశారు. నెల్సన్ వెంకట్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో తమిళ నటుడు అథర్వ మలయాళం నటి నిమిషా సజయన్ కీలక పాత్రల్లో నటించారు. గతంలో 'ప్రేమిస్తే', 'జర్నీ', 'షాపింగ్ మాల్', 'పిజ్జా' వంటి విజయవంతమైన అనువాద చిత్రాలను అందించిన సురేష్ కొండేటి మై బేబీ అంటూ రావడంతో ఈ సినిమా ఎలా ఉందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను ఎంతమేరకు ఆకట్టుకుందో రివ్యూలో చూద్దాం. ఈ చిత్రం ఆనంద్ (అథర్వ), దివ్య (నిమిషా సజయన్) అనే జంట చుట్టూ తిరుగుతుంది. ఆనంద్ తన ఫస్ట్ లవ్ ఫెయిల్ అవ్వడం వలన మందుకి బానిసగా మారతాడు. మరోవైపు దివ్య బోర్డర్‌లైన్ పర్సనాలిటీ డిజార్డర్ అనే మానసిక సమస్యతో బాధపడుతూ ఉంటుంది. వీరిద్దరికి అనుకోకుండా పెళ్లి జరుగుతుంది. అయితే ఆనంద్ దివ్య మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని, ఆమెను ప్రేమిస్తాడు. వారిద్దరూ సంతోషంగా జీవిస్తారు. ఈ క్రమంలోనే దివ్య గర్భవతి అవుతుంది, వారికి ఒక బాబు పుడతాడు. అయితే బిడ్డ పుట్టిన కొన్ని నిమిషాలకే, ఆ బిడ్డ తమది కాదని, ఎవరో ఆసుపత్రిలో మార్చేశారని దివ్య పదేపదే చెబుతుంది. ఆమె మానసిక స్థితి కారణంగా మొదట ఎవరూ ఆమె మాటలు నమ్మరు. కానీ ఆనంద్ తన భార్య మాటలను నమ్మి, నిజం తెలుసుకోవడానికి బయలుదేరతాడు. ఆనంద్ తన బిడ్డను కనుగొనడానికి వెళ్లిన క్రమంలో పిల్లలను కిడ్నాప్ చేసి అమ్ముకునే ఒక పెద్ద నెట్‌వర్క్‌ను కనుగొంటాడు. అయితే ఈ నెట్‌వర్క్‌ని నడిపిస్తుంది ఎవరు. తమిళంలో ఘన విజయం సాధించిన DNA చిత్రాన్ని తెలుగులోకి మై బేబీ DNA పేరుతో డబ్బింగ్ చేసి విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమా విషయానికి వస్తే దర్శకుడు నెల్సన్ వెంకటేశన్ ఎంచుకున్న కథాంశం అత్యద్భుతంగా ఉందని చెప్పవచ్చు. ఆ కథాంశాన్ని తెరపైకి తీసుకురావడానికి ఆయన చేసిన పరిశోధన, దాన్ని సన్నివేశాలుగా మలిచిన తీరు అద్భుతంగా ఆకట్టుకుంటుంది. ఉత్కంఠభరితంగా సాగుతూ అనేక మలుపులు తిరుగుతుంది. ప్రేక్షకుడిని చివరి వరకు ఊపిరి బిగబట్టి చూసేలా దర్శకుడు నెల్సన్ వెంకటేశన్. సినిమాలో ఒక్క సన్నివేశం కూడా అనవసరం అని చెప్పడానికి వీలు లేకుండా ప్రతి ఫ్రేమ్ చాలా చక్కగా రూపొందించారు. పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే, ఈ సినిమా కథలో ఆనంద్‌గా అథర్వ, దివ్యగా నిమిషా సజయన్, మరియు కానిస్టేబుల్‌గా బాలాజీ శక్తివేల్ల నటన హైలైట్‌గా నిలిచింది. బ్రేకప్ అయిన ప్రేమికుడిగా, బిడ్డను కోల్పోయిన తల్లి వేదనను అర్థం చేసుకుని న్యాయం చేయాలనుకునే భర్తగా, అలాగే తన కన్నబిడ్డను కాపాడుకోవడానికి ఎంతకైనా తెగించే తండ్రిగా అథర్వ నటన చాలా బాగుంది. నటనతో పాటు యాక్షన్ సీన్లలో కూడా అద్భుతంగా రాణించాడు. మానసిక సమస్యతో బాధపడే యువతిగా, పుట్టిన కొడుకు దక్కని తల్లిగా నిమిషా సజయన్ అద్భుతంగా నటించింది. తన ఫీల్‌గుడ్ పెర్ఫార్మెన్స్‌తో సినిమాను కొత్త జోన్‌లోకి తీసుకెళ్లాడు. మహ్మద్ జీషన్ అయ్యుబ్ పాత్ర నిడివి తక్కువే అయినా, గుర్తుండిపోయే నటనను ప్రదర్శించాడు. ఈ సినిమాకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను అందించిన జీబ్రాన్‌కు ఫుల్ మార్కులు వేయాల్సిందే. ముఖ్యంగా సెకండాఫ్ ఎమోషనల్ సీన్లలో, యాక్షన్ సన్నివేశాల్లో, అలాగే క్లైమాక్స్‌లో వచ్చే టెంపుల్ ఎపిసోడ్‌లో మ్యూజిక్‌తో జీబ్రాన్ అరిపించేశాడు. ఇక సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ కూడా తాము ఏ మాత్రం తక్కువ కాదనే విధంగా సినిమాను పరుగులు పెట్టించాయి.



సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# అందుకే హీనాఖాన్ పెళ్లికి తొందరపడింది



సీరియల్ హీరోయిన్ హీనాఖాన్‌పై రూమర్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూన4న భగ్న ప్రేమకుడు రాకీ జైస్వాల్‌ను హీనా ఖాన్ వివాహం చేసుకున్నారు. ఆమె పొట్ట కొంచెం ఎత్తుగా కనిపించడంతో గర్భవతి అయ్యిందని పుకార్లు లేపారు. గర్భం దాల్చడంతోనే హడావిడిగా పెళ్లి చేసుకున్నారని సోషల్ మీడియా రూమర్స్ వచ్చాయి. ఆమె ధరించిన డ్రెస్ కారణంగానే అలా కనిపించిందని, పెళ్లి చేసుకొని సంతోషంగా ఉన్న సమయంలో ఇలాంటి ఫేక్ న్యూస్ ప్రచారం మంచిది కాదని అభిమానులు విమర్శకులకు కౌంటర్ ఇస్తున్నారు. హీనాఖాన్ 2024 జూన్ నుంచి రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. మూడో స్టేజీలో క్యాన్సర్ ఉండడంతో చికిత్స తీసుకున్నారు. ఆరోగ్యంపైనే ఎక్కువగా దృష్టి పెట్టారు.

## 650 మంది స్టంట్ మ్యాన్‌లకు ఇన్సూరెన్స్



బాలీవుడ్ హీరో అక్షయ్ గొప్ప మనసు చాటుకున్నాడు. 650 మంది స్టంట్ మ్యాన్‌లకు ఇన్సూరెన్స్ చేయించారు. 'వేటువం' సినిమా షూటింగ్‌లో స్టంట్ మ్యాన్ ఎస్ఎం రాజు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఈ వార్త వినగానే అక్షయ్ కుమార్ చలించిపోయాడు. బాలీవుడ్ లో పని చేస్తున్న 650 నుంచి 700 మంది స్టంట్ మ్యాన్ లకు ఇన్సూరెన్స్ చేయించారు. ఈ పాలసీలో 5 నుండి 5.5 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స ఉంటుంది. ప్రమాదం సెట్‌లో కానీ వెలుపల జరిగినా ? ఇన్సురెన్స్ వర్తిస్తుంది. స్టంట్‌మ్యాన్ రాజు షూటింగ్ లో మృతి చెందిన తరువాత దేశవ్యాప్తంగా ఉన్న స్టంట్‌మ్యాన్‌లు, స్టంట్‌వుమెన్‌ల భద్రతా సమస్యలను అక్షయ్ కుమార్ లేవనెత్తారు.



## రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు

కేంద్రం ఎన్నిసార్లు అడిగినా గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి (Kishan Reddy) తెలిపారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా ఇతర పట్టణాల్లో విమానాశ్రయాలు లేవని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్ లో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదని విమర్శించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వర త్వరగా పూర్తి చేస్తోందని, కాజీపేట యూనిట్ ను కోచ్ వ్యాగన్లు నుంచి ఇంజిన్ల తయారీ వరకు విస్తరిస్తున్నాం అని కిషన్ రెడ్డి తెలియజేశారు. బడ్జెట్ కూడా రూ. 200 కోట్లతో ప్రారంభమై మరో రూ. 200 కోట్లు పెరిగిందని కాజీపేట రైల్వే పరిశ్రమతో దాదాపు 3 వేల ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రానికి అనేక కొత్త రైళ్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. జోధ్ పుర్, కచ్, అహ్మదాబాద్ కు నేరుగా రైళ్లు సర్వీసులు వస్తాయని పేర్కొన్నారు. ఎంఎంటిఎస్ ను యాదగిరిగుట్ట వరకు విస్తరించాలని నిర్ణయించామని, యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ విస్తరణకు టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది పూర్తి చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



## భారత ఆర్థిక వృద్ధి.. ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తున్న గతి

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ డోలాడుతున్న నేపథ్యంలో, భారత్ తన ప్రత్యేకమైన స్థానం నిలుపుకుంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ వంటి ప్రముఖ దేశాల వృద్ధి శాతం తగ్గుముఖం పట్టినప్పటికీ, భారతదేశం మాత్రం స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తోంది. ఇతర దేశాలతో పోలిస్తే, భారత్ వృద్ధి రేటు ఎంతో ముందంజలో ఉంది. కరోనా తర్వాతి కాలంలో కూడా భారత్ ఆర్థికంగా వేగంగా కోలుకుంది. నిర్మాణ రంగం, సేవల రంగం, ఐటీ, తయారీ వంటి విభాగాల్లో బలమైన వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ సంస్థలు, పెట్టుబడిదారులు భారత్ వైపు ఆసక్తిగా చూడటం దీని ప్రతిఫలమే. ప్రపంచ బ్యాంకు నివేదికల ప్రకారం, వచ్చే సంవత్సరాల్లో కూడా భారత్ వృద్ధి గతి బలంగా కొనసాగుతుంది. స్థానిక వినియోగం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా వంటి పథకాలు దీన్ని మరింతగా వేగవంతం చేస్తున్నాయి. ఈ పటిమతో భారత్ ప్రపంచ ఆర్థిక శక్తిగా మారే దిశగా ముందుకు సాగుతోంది.

# దూసుకెళ్తున్న వైభవ్



ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్ జట్టు కొనుగోలు చేయడంతో వెలుగులోకి వచ్చిన వైభవ్ సూర్యవంశీ .. లీగ్‌లో అదరగొట్టాడు. గుజరాత్ టైటన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత క్రికెటర్‌గా రికార్డు సృష్టించాడు. అయితే ప్రస్తుతం వైభవ్ ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత అండర్-19 జట్టు తరఫున ఆడుతున్నాడు. ఈ సందర్భంగా అక్కడ పలు రికార్డులను అతడు సాధిస్తున్నాడు. ఐదు యూత్ వన్డేల్లో ఆరంభంలో నిరాశపరిచినా.. నాలుగో వన్డేలో 52 బంతుల్లో సెంచరీ చేసి అదరహో అనిపించాడు. ఇప్పుడు యూత్ టెస్ట్ సిరీస్‌లోనూ వైభవ్ అదరగొడుతున్నాడు. తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఈ చిచ్చరపిడుగు చరిత్ర సృష్టించాడు. మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాట్‌తో విఫలమైనప్పటికీ.. బౌలింగ్‌లో కుమ్మేశాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో కెప్టెన్ హంజా షేక్(84), వికెట్ కీపర్ థామస్ రూ (34) వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, 1 సిక్సుతో 56 పరుగులు చేశాడు. దీంతో అత్యంత పిన్న వయస్సులో ఒక యూత్ టెస్ట్‌లో అర్ధశతకంతో పాటు వికెట్ తీసిన క్రికెటర్‌గా వైభవ్ సూర్యవంశీ చరిత్రకెక్కాడు. గతంలో ఈ రికార్డు బంగ్లాదేశీ క్రికెటర్ హసన్ మిరాజ్ పేరిట ఉండేది. హసన్ 15 ఏళ్ల 167 రోజుల వయస్సులో ఈ రికార్డు సాధించగా.. వైభవ్ 14 ఏళ్ల 107 రోజుల్లో ఆ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, భారత్-ఇంగ్లండ్ మధ్య జరిగిన తొలి యూత్ టెస్ట్ డ్రాగా ముగిసింది.

## అమర్నాథ్ యాత్రలో విరిగిపడ్డ కొండ చరియలు

అమర్నాథ్ యాత్రలో అపశృతి చోటు చేసుకుంది. బాల్తాల్ మార్గంలో రైల్‌పత్రి వద్ద భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. 36 గంటల పాటు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఒక యాత్రికుడు మృతి చెందగా, ముగ్గురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇవాళ అమర్‌నాథ్ యాత్రను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలానికి SDRF అధికారులు చేరుకొని సహాయక చర్యలు అందిస్తున్నారు.





# ఆయన పొంగులేటి కాదు.. బాంబులేటి: కెటిఆర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎప్పటికీ కెసిఆర్ స్థాయి రాదు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ప్రజలకు ప్రయోజనం లేదని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. ఖమ్మం పర్యటనలో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. తాను తప్పు చేయలేదు కాబట్టి గట్టిగా మాట్లాడుతున్నామని వివరించారు. సవాల్ విసిరిన రేవంత్ చివరకు తోక ముడిచారని చురకలంటించారు. అసెంబ్లీలో కాంగ్రెసోళ్లు చర్చిద్దామంటున్నారని, కానీ తన మైక్ కట్ చేయకుండా ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. సిఎం రేవంత్‌ను మానసిక హాస్పిటల్‌లో చూపించాలని ఎద్దేవా చేశారు. ఆధారాలు లేకుండా డ్రగ్స్, హీరోయిన్స్ అంటూ అనవసర ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఖమ్మంలో ముగ్గురు మొనగాళ్లులాగా తిరుగుతున్నారని, బాంబులు పేలుతాయని పొంగులేటి చెప్పారని, గత దీపావళి పోయింది మళ్ళీ దీపావళి వస్తుందని, ఇప్పటివరకు ఒక్క బాంబు పేలలేదని ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు, బాంబులేటి అని పిలుస్తున్నారని చురకలంటించారు. కమిషన్లలో ఒకాయన బిజీగా ఉన్నారని, రైతులు ఇబ్బందులు పడుతుంటే వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని, రైతన్నలకు ఎరువులు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కెటిఆర్ విమర్శలు గుప్పించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేసి బీఆర్ఎస్ సత్తా చాటాలని కెటిఆర్ పిలుపునిచ్చారు. ఇప్పటిదాకా మా కోసం కార్యకర్తలు, నాయకులు కష్టపడ్డారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము కష్టపడి ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ లుగా గెలిపించుకుంటామన్నారు. ప్రభుత్వం మీద ప్రజలకు పీకల దాకా ప్రజలకు కోపం ఉందని, ఈ వ్యతిరేకతను సరిగ్గా వాడుకుంటే ఖమ్మం, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా పరిషత్తులు బిఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందని జోస్యం చెప్పారు. యువకులు ముందుకొచ్చి కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు వివరించగలిగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో అద్భుతమైన ఫలితాలు వస్తాయని కెటిఆర్ తెలియజేశారు.



## 'విశ్వంభర' కథ ఇదే.. క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన దర్శకుడు

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. వశిష్ఠ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'రామా రామా' అంటూ సాగే ఓ పాట కూడా విడుదల చేశారు చిత్ర యూనిట్. అయితే టీజర్ చూసిన ప్రేక్షకులు సినిమా కథను రకరకాలుగా అంచనా వేశారు. కొందరు ఇదే విశ్వంభర కథ అని ప్రచారం కూడా చేశారు. అయితే ఇలాంటి పుకార్లకు దర్శకుడు వశిష్ఠ ఫుల్‌స్టాప్ పెట్టారు. సినిమా కథ గురించి ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాలో 14 లోకాలు చూపించనున్నట్లు వశిష్ఠ పేర్కొన్నారు. ''మనకు మొత్తం 14 లోకాలు ఉన్నాయి. పైలోకాలు ఏడు, కింది లోకాలు ఏడు. ఇప్పటివరకూ ఎవరికి తోచిన విధంగా వాళ్లు యమలోకం, స్వర్గలోకం, పాతాల లోకాన్ని చూపించారు. విశ్వంభరలో వీటన్నిటినీ దాటి పైకి వెళ్లా. అదే బ్రహ్మదేవుడి సత్య లోకం. ఈ 14 లోకాలకు అదే ఆధారం. హీరో ఆ లోకానికి డైరెక్ట్‌గా ఎలా వెళ్లాడు. ? హీరోయిన్‌ను ఎలా తెచ్చుకున్నాడు. ?'' అనేది ఈ సినిమా కథ అని వశిష్ఠ వివరించారు. ఈ విషయం ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇక ఈ సినిమాలో త్రిష, అషిక హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. వీరిద్దరితో పాటు నాగిని సీరియల్ ఫేమ్ మౌనీరాయ్ ఈ సినిమాలో స్పెషల్ పాటలో చిరుతో కలిసి చిందులు వేస్తుందని టాక్ వినిపిస్తోంది. చిరంజీవి 'ఖైదీ' సినిమాలో సూపర్ హిట్ సాంగ్ 'రగులుతోంది మొగలిపొద' పాటను ఈ సినిమాలో రీమేక్ చేసి ఆ పాటపై మౌనీరాయ్, మెగాస్టార్ డ్యాన్స్ చేయనున్నాట్లు టాక్.

# హాట్ లుక్ లో దిశా పటాని

అందం, అభినయం ఉన్న అవకాశాలు లేక ఎదురుచూస్తున్న భామల్లో ఈ ముద్దుగుమ్మ ఒకరు. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తన నటనతోనే కాదు గ్లామర్ తోనూ ప్రేక్షకులను ఆకట్టుకొని ప్రేక్షకులను మెప్పించింది ఈ బ్యూటీ. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందికుంటున్నా కూడా స్టార్ డమ్ మాత్రం ఈ అమ్మడుకి అందని ద్రాక్ష గా మారింది.ఇండస్ట్రీలో హాట్ బ్యూటీగా పేరు తెచ్చుకుంది ఆమె.. అందంలో అప్సరస.. కానీ తెలుగులో చేసిన సినిమాలు మాత్రం రెండు సినిమాలే ఒకటి డిజాస్టర్, మరో సినిమా భారీ హిట్. ఆమె ఎవరో కాదు దిశా పటాని. ఈ హాట్ బ్యూటీ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ బాలీవుడ్ భామ తెలుగులో లోఫర్ అనే సినిమాతో పరిచయం అయ్యింది.

మహిళా నేతలపై అసభ్య వ్యాఖ్యలు.. ఎమ్మెల్యే భాను ప్రకాష్‌పై

## రోజా పోలీసులకు ఫిర్యాదు



మాజీ మంత్రి మరియు ఎమ్మెల్యే ఆర్.కే. రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఇప్పటికే రోజా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు అసభ్యంగా ఉన్నాయని, మహిళా ప్రతినిధుల గౌరవాన్ని కించపరచేలా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రాతినిధ్యం వహించే వ్యక్తులు ఇలా ప్రవర్తించడం సరైనదికాదని ఆమె పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన వైసిపి నేతలు గాలి భాను ప్రకాష్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మహిళా నేతల పట్ల ఈ విధమైన అసభ్య సంభాషణలు నైతికంగా తగవని వారు తెలిపారు. ప్రతిపక్ష నేతల విమర్శల పేరుతో వ్యక్తిగత స్థాయిలో దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వ హయాంలో వైసిపి మహిళా నేతల పైన దాడులు, మాటల వేధింపులు పెరిగాయని వైసిపి నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళల స్వాభిమానాన్ని కాపాడాలంటే ఇటువంటి చర్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి తగిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా జీవితంలో నైతిక విలువలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేస్తున్నారు.